క్లుప్తంగా

ఉద్దేహాళ్‌లో ఎన్నికల ప్రచారం



ఉద్దేహాళ్‌లో ప్రచారం చేస్తున్న విశ్వ

బొమ్మనహాళ్: ఉద్దేహాళ్‌లో యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. మెట్టు విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు ఈశ్వరరెడ్డి , ఎంసీహెచ్ రాజ్‌కుమార్, లోకేష్, వెంకటాక్షిపతి రెడ్డి, పయ్యావుల సత్యన్న, పరమేశ్వర, కందేపల్లి రమేష్, విశ్వనాథ్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, రంగారెడ్డి, మోహన్‌రెడ్డి, వన్నూరుస్వామి, లాలు సాహెబ్, కృష్ణ, ఆంజినేయులు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశులు, వెంకట్‌రెడ్డి, సురేష్ స్వామి, తిప్పేస్వామి, వీరన్నగౌడ్ , చిదానంద, రవి, ఫోటో బసవరాజు, డాక్టర్ బసప్ప, పాల్గొన్నారు.

ఊపందుకున్న వలసలు



వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న పార్టీ నేతలు

కళ్యాణదుర్గం: టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు ఊపందుకున్నాయి. శుక్రవారం ఉమా క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడు సమక్షంలో పలు కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఉమా మహేశ్వరనాయుడుతో పాటు ఎమ్మెల్సీ మంగమ్మ సమక్షంలో మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డుకు చెందిన 20 కుటుంబాలు, 24వ వార్డుకు చెందిన 6 కుటుంబాలు పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బొమ్మన్న, మండల కన్వీనర్ సర్వోత్తమ, పార్టీ నాయకులు కిరీటి, దొడగట్ట నారాయణ, తలారి సత్తి, బిక్కి గోవిందరాజులు, మల్లికార్జున, మంజులపాల్గొన్నారు.

కిక్కిరిసిన మసీదులు



మక్కా మసీదులో చివరి శుక్రవారం సామూహిక ప్రార్థనలకు హాజరైన ముస్లింలు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని మసీదులు రంజాన్ చివరి శుక్రవారం కావడంతో పట్టణంలోని మసీదులు ముస్లింలతో కిక్కిరిశాయి. పట్టణంలో మొత్తం 26 మసీదుల్లో ప్రత్యేక జోహార్ నమాజ్‌కు పెద్ద ఎత్తున హాజరై ప్రార్థనలు చేశారు. మౌలానాలు, హాఫీజ్‌లు మాట్లాడారు.

ఉరవకొండ లయన్స్ క్లబ్‌కు అత్యధిక పురస్కారాలు

ఉరవకొండ: 2022–23 సంవత్సరానికి ఉరవకొండ లయన్స్‌క్లబ్‌కు అత్యధిక పురస్కారాలు దక్కినట్లు క్లబ్ అధ్యక్షులు జయకృష్ణ శుక్రవారం తెలిపారు. ఎక్సలెంట్ క్లబ్ అధ్యక్షుడిగా సప్తగిరి మల్లికార్జున, మెమొరబుల్ రీజనల్ చైర్మన్‌గా కొమ్మసాని బాలచంద్ర, ఎక్సలెంట్ జిల్లా చైర్మన్‌గా టి.గణేష్‌బాబు, బెస్ట్ రికగ్నైజ్డ్ జిల్లా చైర్మన్‌గా చిట్టా శ్రీధర్, ఉత్తమ కేబినెట్ అడ్వైజర్‌గా ప్రభాకర్‌నాయుడు, ఉత్తమ రీజనల్ కార్యదర్శిగా ఎంసీ జయకృష్ణ, గవర్నర్ అప్రిసియేషన్ జిల్లా చైర్మన్‌గా నాగేశ్వరావు, అప్రిసియేషన్ జిల్లా చైర్మన్‌గా మిడతల విశ్వనాథ్, అప్రిసియేషన్ జిల్లా చైర్మన్‌గా జీకె శ్రీధర్, న్యూవాయిస్ ఎం.సురేంద్ర ఎంపికయ్యారు. వీరికి ఈనెల ఈనెల 7న ప్రొద్దుటూరులో అవార్డులు అందజేయనున్నారు.

నాటుసారా ఊట ధ్వంసం

కళ్యాణదుర్గం రూరల్: వెంకటంపల్లి తండాలో గుట్టుగా తయారు చేస్తున్న నాటు సారా స్థావరంపై సెబ్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. శుక్రవారం సెబ్ సీఐ వెంకటేశులు తన సిబ్బందితో కలిసి నాటు సారా స్థావరంపై దాడి చేసి, 400 లీటర్ల బెల్లం ఊట, పది లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఉరవకొండ: పీఓ, ఏపీఓలు శిక్షణా తరగతులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ అసెంబ్లీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ శిరీష ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్నికల విధుల్లో పాల్గొనే పీఓ, ఏపీఓలకు మొదటి విడత శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మొదటి విడతలో బెళుగుప్ప, కూడేరు, విడపనకల్లు మండలాలకు చెందిన 280 మంది ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ఏఈఆర్‌ఓ మాట్లాడుతూ ఈనెల 7, 14తేదీల్లో రెండు, మూడో విడత శిక్షణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంసీసీ పర్యవేక్షణ అధికారి ఎంపీడీఓ అమృతరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

కంబదూరు: ఎన్నికల నేపథ్యంలో చెక్‌పోస్టులో విధులు నిర్వర్తించే సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండి వాహనాలను తనిఖీ చేయాలని డీఎస్పీ బి.శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం ఓబగానిపల్లి బార్డర్ చెక్‌పోస్ట్‌ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి, వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం తిమ్మాపురంలోని పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎస్‌ఐ ఆంజనేయులు, ఏఎస్‌ఐ ఓబులేసు, హోంగార్డు బాబు పాల్గొన్నారు.

పయ్యావులకు ఓటుతో బుద్ధి చెప్పండి

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి



వెంకటాంపల్లి పెద్దతండాలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, చిత్రంలో అశ్వర్థనాయక్



వెంకటాంపల్లి చిన్నతండాలో విశ్వేశ్వరరెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు, కార్యకర్తలు

వజ్రకరూరు: ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నగరాలకు పరిమితమై, ఎన్నికల ముందు వచ్చి ప్రజలను మభ్య పెట్టేందుకు గిమ్మిక్కులు చేస్తున్న పయ్యావులకు ఓటుతో బుద్ధి చెప్పాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థనాయక్ తదితరులు ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం సాయంత్రం వెంకటాంపల్లిపెద్దతండా, వెంకటాంపల్లి చిన్నతండా, వెంకటాంపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటాంపల్లి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు.

పయ్యావులకు ప్రజా సమస్యలు పట్టవు..

ఎమ్మెల్యేగా ఐదేళ్లలో ఉరవకొండ నియోజకవర్గ ప్రజల సంక్షేమాన్ని పయ్యావుల కేశవ్ ఏమాత్రం పట్టించుకోలేదని విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. మండలంలో అటవీభూములు సాగు చేస్తున్న గిరిజన రైతులకు సాగు హక్కు పట్టాలు అందకుండా పయ్యావుల కేశవ్ కుట్ర చేశారన్నారు. తాను అనేకమార్లు ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానన్నారు. కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థనాయక్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, సర్పంచులు కోర్రా శివాజీనాయక్, భూమా కమలారెడ్డి, ఉప సర్పంచులు ఝాన్సీబాయి, వెంకటేష్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ సుశీలమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు సామానాయక్, గోబ్రియా నా యక్, గోపాల్‌నాయక్, వెంకటేష్‌నాయక్, రామస్వామినాయక్, తిరుమలేష్ నాయక్, గోవిందునాయక్, రూప్లనాయక్, శీనానాయక్, దాసునాయక్, గోబ్రియానాయక్, చం దునాయక్, ఎర్రిస్వామినాయక్, భూమా ముష్టూరు రెడ్డి, చిదంబరి, తిరుమలస్వామి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

వజ్రకరూరు: మండలంలోని వెంకటాంపల్లిపెద్దతండాలో శుక్రవారం సాయంత్రం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సూర్యానాయక్, క్రిష్టానా యక్‌తో పాటు మరికొందరు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి పార్టీ కండువాలు వేసి, ఆహ్వానించారు. వెంకటాంపల్లిచిన్నతండాకు చెందిన టీడీపీ నాయకులు బాలునాయక్, హంకానాయక్ తదితరులతోపాటు మరికొందరు వైఎస్సార్‌సీపీలో చేరారు. వెంకటాంపల్లిలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిదంబరిని విశ్వేశ్వరరెడ్డి, టీటీడీ బోర్డు సభ్యుడు అశ్వర్థనాయక్ తదితరులు పరామర్శించారు.

బెళుగుప్ప: మండల కేంద్రంలోని వినాయక కాలనీ, వెంకటాద్రిపల్లి రోడ్, కమ్మర వీధి తదితర కాలనీల్లో పార్టీ నాయకులు శుక్రవారం ఇంటింటా విశ్వన్న కార్యక్రమంలో భాగంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షులు శివలింగప్ప, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు,ఎంపీటీసీ శకుంతలాబాయి , పార్టీ మండల ఉప కన్వీనర్ కరుణాకర్, గ్రామ కన్వీనర్‌లు పూల ప్రసాద్, తిప్పేస్వామినాయక్, గురుమూర్తిరెడ్డి,శీనానాయక్, నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ పాతన్న, నాయకులు వెంకటేశులు, తిమ్మారెడ్డి, రాముడాయల్, సుంకానాయక్, కేశానాయక్, కిష్టప్ప, గోవిందునాయక్ పాల్గొన్నారు.

నేడు విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం

కూడేరు: ముద్దలాపురంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు 'ఇంటింటికీ మన విశ్వన్న' పేరిట ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నేతలు ఓ ప్రకటనలో తెలిపారు.

వైఎస్ జగన్‌తోనే జనరంజక పాలన



కదరంపల్లిలో ఫ్యాన్ గుర్తు చూపుతున్న మెట్టు



మీన్లపల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న మెట్టు

- ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే జనరంజక పాలన సాధ్యమైందని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆవులదట్ల, కదరంపల్లి, నాగిరెడ్డి పల్లి గ్రామాల్లో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జున, కోఆప్షన్ సభ్యులు దిలావర్ బాషా, మాజీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవింద్, రేకులకుంట శివారెడ్డి, బోర్ వెల్ నాగిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉడేగోళం , కొండాపురం సహకార సంఘాల అధ్యక్షులు భీమన్న, లక్ష్మిరెడ్డి, కాంట్రాక్టర్లు ఆర్టీ కాంతారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ మఠం కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ బాబులు, ఆవులదట్ల నారాయణ నాయక్, జనార్ధన, ధర్మానాయక్, వెంకటేశ్ నాయక్, చిక్కణ్ణ, కదరంపల్లి మస్తాన్, బొజ్జప్ప, నాగిరెడ్డి పల్లి ముక్కణ్ణ, రాఘవేంద్ర రెడ్డి, మురహరి, నాయకులు పాటిల్ వెంకటరెడ్డి, కొంతానపల్లి తిప్పారెడ్డి, బొమ్మక్కపల్లి శ్యాంసుందర్ రెడ్డి, ఆనందరెడ్డి, రాయంపల్లి రామాంజనేయులు, నగేష్ , జుంజురాంపల్లి జగదీష్ , రుద్రముని, కెంచానపల్లి ఆంజనేయులు, సూరన్న, కాశీపురం తిమ్మప్ప, వేపరాల నాగేంద్ర, బేలోడు రామాంజనేయులు, బీటీపీ రాజు, కొండాపురం రామన్న, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

చంద్రబాబు మోసపూరిత హామీలను నమ్మొద్దు

కణేకల్లు: మండలంలోని బిదరకుంతం, మీన్లపల్లి, గరుడచేడు, తుంబిగనూరు, నాగేపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ప్రచారం చేశారు. జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, మండల అగ్రిబోర్డు చైర్మన్ ఆలేరి లక్ష్మీకాంతరెడ్డి, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, సర్పంచులు హనుమంతప్ప, వన్నూరుస్వామి, ఫణీంద్రగౌడ్, వైస్ సర్పంచు బసవరాజు, ఎంపీటీసీ జయరాం, వంద్రయ్య, నాయకులు ఆనంద్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, లోకేష్, ఎర్రిస్వామి, నాగేపల్లి ప్రకాష్, మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, మార్కెట్‌యార్డు మాజీ చైర్ పర్సన్ ఉషారాణి, మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి, పాటిల్ బ్రహ్మానందరెడ్డి, సొల్లాపురం గోపాల్‌రెడ్డి, వేమన పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో పది కుటుంబాలు చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: నాగిరెడ్డిపల్లిలో టీడీపీకి చెందిన పది కుటుంబాలు ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు, పారదర్శక పాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు కురుబ ఈరన్న, ఆంజనేయులు, చిత్రలింగప్ప, రామాంజనేయులు, హనుమంతు తదితరులు తెలిపారు.

నేడు ఎన్నికల ప్రచారం

గుమ్మఘట్ట: భూపసముద్రం, ఎర్రంపల్లి, మారెంపల్లి, ఎస్.కొత్తపల్లి, దేవరెడ్డిపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి శనివారం ఎన్నికల ప్రచారం చేపట్టనున్నారని మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి శుక్రవారం తెలిపారు.

ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, నాయకులు



లక్ష్మంపల్లిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీ తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందాయని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని వేపులపర్తి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వేపులపర్తిలో తలారి రంగయ్యను గజమాలతో సత్కరించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో ఆయా కుటుంబాలకు జరిగిన మేలు వివరించారు. అంతకుముందు బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. యూనియన్ బ్యాంకు ఎదురుగా ఉన్న ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీపీ చంద్రశేకర్ రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజనేయులు, వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాద రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి, తాలూక కురుబ సంఘం నాయకులు దొణస్వామి , గంగాదరప్ప , మహిళా నాయకురాలు చందన శివాజీ , మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖరరెడ్డి, మండల యూత్ కన్వీనర్ రాము , సర్పంచ్‌లు రంగప్ప, శెట్టిగారి మంజునాథ, ఎంపీటీసీ బుసప్ప , నాయకులు ఆంజనేయులు,శరణప్ప, తిప్పారెడ్డి, ఎల్లప్ప , మంజునాథ, మహలింగ, దేవపుత్రపాల్గొన్నారు.

ఇఫ్తార్ విందుకు హాజరైన ఎంపీ

శెట్టూరు: లక్ష్మంపల్లిలోని మసీదులో ముస్లింలు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎంపీ తలారి రంగయ్య శుక్రవారం పాల్గొన్నారు. జెడ్పీటీసీ మంజునాథ, నాయకులు ముత్యాలు, తిప్పేస్వామి, హిమాంవలి, ఎమ్మెస్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు తలారి రంగయ్య పర్యటన

కళ్యాణదుర్గం: ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య బ్రహ్మసముద్రం, శెట్టూరు, కుందుర్పి మండలాల్లో శనివారం పర్య టించనున్నారు. ఉదయం 10 గంటలకు బ్రహ్మసము ద్రంలో ప్రచారం ప్రారంభమవుతుందని, మధ్యాహ్నం 3 గంటలకు కుందుర్పిలో ప్రచారం చేయనున్నారు.

ఎన్నికల్లో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న శిక్షకులు

రాయదుర్గం: ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని ఆర్‌ఓ కరుణ కుమారి అన్నారు. పట్టణంలోని కణేకల్లు రోడ్డులోనున్న హైస్కూల్‌ల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే 400 మంది పీఓ (ప్రిసైడింగ్), ఏపీఓ (సహాయ ప్రిసైడింగ్)లకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఆర్‌ఓ మాట్లాడారు. పోలింగ్ అధికారులకు ఈవీఎంలపై అవగాహన ఉండాలన్నారు. మాక్‌పోలింగ్ నిర్వహణ, ఈవీఎం యంత్రాల పనితీరు, బ్యాలెట్ యునిట్, కంట్రోల్ యునిట్, వీవీ ప్యాట్ల కనెక్షన్లు, వాటి పనితీరు, మరమ్మతులు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు ఇతర అంశాలపై ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఉద్యోగికీ అవసరమన్నారు.

విజయ సంకల్ప యాత్రకు అపూర్వ స్వాగతం



లక్ష్మీనృసింహస్వామికాలనీలో ఇంటింటా ప్రచారం చేస్తున్న యువనేత ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ: పట్టణంలోని లక్ష్మీనృసింహకాలనీలో పార్టీ యువజన విభాగం రాయలసీమ జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డికి అపూర్వ స్వాగతం లభించింది. శుక్రవారం లక్ష్మీనృసింహకాలనీ, డ్రైవర్స్ కాలనీల్లో విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయంలో పూజల అనంతరం ఇంటింటా ప్రచారం చేశారు. యువనేత ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మాజీ ఎంపీపీ, జెడ్పీటీసీలు చంద్రమ్మ, తిప్పయ్య, సింగాడి దస, నీలూరి రత్న, వశికేరిమల్లి, ఎంపీటీసీ డొకారి మంజుల, జోగి భీమా, జోగిహనమంతు, అమర్నాథ్, బేల్దార్ శర్మాస్, జేసీబీ రామకృష్ణ, శర్మాస్, సులోచన, మనోహర్, రామిరెడ్డి, షేక్షావలి, టెంకాయల శీనా, చాకలి లక్ష్మీనారాయణ, ఓబన్న, జీఎంఎస్ మీరంబాషా, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం



జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పిస్తున్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: మాజీ ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తన నివాసం వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. మెట్టు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ స్ఫూర్తితోనే ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, మాజీ జెడ్పీటీసీ గోవిందప్ప, గుమ్మఘట్ట వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, నాయకుడు మురళీమోహన్‌రెడ్డి, దళిత సంఘం నాయకులు గుమ్మఘట్ట కేఎం రాజు, బేలోడు రామాంజనేయులు, బీటీపీ వన్నూర్‌స్వామి, భూపసముద్రం సర్పంచ్ అనిల్, శివ పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ మంజునాథ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ మండల కన్వీనర్ సోమనాథ రెడ్డి, కన్వీనర్ జేసీఎస్ కన్వీనర్ శివన్న యాదవ్, తిమ్మరాజు, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు రామకృష్ణ, ఎమ్మెస్ రాయుడు, తిప్పేస్వామి, మహాబలి, వీరాంజనేయులు, రామాంజనేయులు, వీరభద్రప్ప, లింగప్ప, రాజశేఖర్, రంగనాథ శెట్టి, ఆధిషేషు, గోవిందు, ఎంపీటీసీ నరసింహులు పాల్గొన్నారు.

కంబదూరు: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ దళిత నాయకుల ఆధ్వర్యంలో భారత తొలి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, సర్పంచ్ భర్త తిమ్మప్ప, ఎంపీటీసీలు, మీసేవ కుమార్, సోమశేఖర్, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, ఆలయ ధర్మకర్త మల్లురి వెంకటేశులు, ఎస్సీసెల్ జిల్లా జాయింట్ కార్యదర్శి క్రాంతి, మాజీ ఎంపీటీసీ వెంకటప్ప, నాయకులు కిరణ్, చంద్ర, దాదు, కొడతల ప్రసాద్, అబ్బాస్, రమేష్, ఒంటారెడ్డిపల్లి వెంకటేశులు, ఈడిగ మారుతి, శ్రీధర్, లోకేష్, సునీల్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తెలుసుకోవాలి

కళ్యాణదుర్గం: ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆర్‌ఓ డాక్టర్ రాణీసుస్మిత సూచించారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక డిగ్రీ కళాశాలలో డివిజన్‌లోని పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు శిక్షణ ఇచ్చారు. ఆర్‌ఓ హాజరై మాట్లాడారు. పోలింగ్ అధికారులు ఎన్నికల సంఘం నిబంధనలను తెలుసుకోవాలన్నారు. అనంతరం పది మంది ట్రైనీ మాస్టర్లు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎన్నికల డీటీలుపాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ఎన్నికల ప్రచారం చేస్తున్న ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం రూరల్: త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, వైస్‌చైర్మన్ జయం ఫణి, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ మారుతమ్మ, పట్టణ జేసీఎస్ కన్వీనర్, కౌన్సిలర్ అర్చన, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, కౌన్సిలర్ రాము, కోఆప్షన్ ఆఫ్జల్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి షెక్షా, హులికల్లు ఎంపీటీసీ హనుమంతరెడ్డి, నాయకులు తిరుమల వెంకటేశులు, శ్రీకాంత్ రెడ్డి, రెవన్న, కిరిటీ యాదవ్, వెలుగు నాగరాజు, ఇటుకల నాగరాజు, సత్తి, నటరాజ్, గాజుల అంజి, రమేష్, అనిల్, మల్లి, మల్లికార్జున, నరసింహ, హరి,రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ కార్యకర్తలను వైఎస్సార్‌సీపీకి ఆహ్వానిస్తున్న దృశ్యం

శెట్టూరు: మండలంలోని చిన్నంపల్లి, యాటకల్లుకు చెందిన టీడీపీ నాయకులు,కార్యకర్తల కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. శుక్రవారం వైఎస్సార్‌సీపీ నేత ఉమామహేశ్వర నాయుడు సమక్షంలో పార్టీలో చేరాయి. పార్టీలోకి చేరినవారిలో చిన్నంపల్లికి చెందిన వేముల శ్రీనివాసులు, వేముల గిరిబాబు, ఎం.యల్లప్ప, జి.ఈరన్న, చాకలి వెంకటేశులు, వి.నాగరాజు, వి. హనుమంతు, ఖాసీం, ఎం .మల్లికార్జున, జి.నవీన్, ఎం.గంగాధర, యాటకల్లుకు చెందిన నీరుగంటి సత్తి కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్, సత్యనారాయణ, గొల్ల ఈరన్న, కరియన్న, గొల్ల రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే మైనార్టీల సంక్షేమం



ముస్లింలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్సార్‌సీపీ నేత ఉమ

కళ్యాణదుర్గం రూరల్: మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్సీ మంగమ్మ, వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమామహేశ్వర నాయుడు పేర్కొన్నారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలోని బిల్లాల్ మసీద్ దగ్గర రంజాన్ చివరి శుక్రవారం సందర్భంగా పవిత్ర ప్రార్థన అనంతరం ముస్లింలతో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం మంగమ్మ, ఉమామహేశ్వరనారాయుడు మాట్లాడుతూ రానున్న ఎన్నికలు పేదలు, పెత్తందార్లకు జరుగుతున్న యుద్ధం అని, పేదల పక్షాన ఉన్న జగనన్నను మరో మారు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మ రాజ్‌కుమార్, వైస్ చైర్మన్ జయం ఫణీ, కోఆప్షన్ సభ్యుడుఅఫ్జల్, విద్యార్థి విభాగ రాష్ట్ర కార్యదర్శి షెక్షా, శెట్టూరు జెడ్పీటీసీ మంజునాథ్, జెడ్పీటీసీ బొమ్మన్న, మండల కన్వీనర్ సర్వోత్తం, కౌన్సిలర్ లక్ష్మన్న, నాగిరెడ్డిపల్లె రామాంజనేయులు, తిరుమల వెంకటేశులు, శ్రీకాంత్ రెడ్డి, సత్తి, దొడగట్ట నారాయణ, తలారి శ్రీకాంత్, మల్లి, మైనార్టీ నాయకులు హబీబ్, టిప్పు, జాకీర్, ఇబ్రహీం, యాసిన్, రఫీక్, నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



పాళ్లూరులో ప్రచారం చేస్తున్న చందన శివాజీ

కంబదూరు: మండలంలోని పాళ్లూరు, వెంకటంపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని మహిళా నాయకురాలు చందన శివాజీ ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, నాయకులు నాగేంద్ర, నరసింహులు, అశోక్, మంజుళ, తదితరులు పాల్గొన్నారు.

నేడు 'మా బూత్ సిద్ధం'

శెట్టూరు: మండలంలో శనివారం మా బూత్ సిద్ధం – మేమంతా సిద్ధం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ మంజునాథ, కన్వీనర్ శివన్న యాదవ్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు మండల కేంద్రంలోని బసంపల్లి రోడ్డులోని వ్యవసాయ క్షేత్రం కార్యక్రమం ఉంటుందన్నారు.

నేటి నుంచి ఏపీజీబీలో క్రాప్‌లోన్ రెన్యూవల్

కూడేరు: కూడేరులోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో శనివారం నుంచి ఖరీఫ్ క్రాప్‌లోన్ల రెన్యూవల్ ప్రారంభిస్తున్నట్లు మేనేజర్ రవికుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. 6న అంతరగంగ, 8–10 వరకు అరవకూరు, 12–15 వరకు ఇప్పేరు, 16–18 వరకు కడదరకుంట, 19, 20న కమ్మూరు, 22,23న కరుట్లపల్లి, 25,26న కూడేరు , 30 నుంచి మే 2 వరకు ముద్దలాపురం, 3,4న పి.నాగిరెడ్డిపల్లి, 6న సింగంపల్లి గ్రామాల రైతులకు రెన్యూవల్ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

తాగునీటి సమస్య రానీయొద్దు

శెట్టూరు: మండలంలో ఎక్కడా తాగునీటి సమస్య రానీయొద్దని ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ మంజునాథ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఎన్నికల కోడ్ నిబంధనలకు లోబడి ఎంపీడీఓ నరసిహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈఓఆర్డీ రఘురామరావు, పీఆర్ ఇంజనీర్ సురేంద్ర ప్రసాద్, ఏఈ జయకృష్ణ, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, ఎంపీటీసీలు నాగవేణి, నరసింహులు, బిటి. ప్రకాష్, సర్పంచులు తిమ్మరాజు, పాలయ్య, విరుపాక్షి, ఈరన్న, చిట్టమ్మ, వెంకటేశులు, సింగిల్ విండో అధ్యక్షులు ఎర్రిస్వామి, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

యానిమేటర్ తొలగింపు

రాయదుర్గం: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు మద్దతుగా బొమ్మనహాళ్ మండలం కృష్ణాపురం వైకేపీ యానిమేటర్ ఆంజనేయులు ఇటీవల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడు. దీనిపై శుక్రవారం 'టీడీపీ ఎన్నికల ప్రచారంలో యానిమేటర్' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. యానిమేటర్‌ను తొలగిస్తూ డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి ఉత్తర్వులు ఇచ్చారు.

ఉగాది యాటకు బయల్దేరిన నీలగిరిస్వామి

వజ్రకరూరు: మండల కేంద్రంలోని నీలగిరి స్వామి శుక్రవారం రాత్రి ఉగాది యాటకు బయల్దేరివెళ్లారు. శుక్రవారం సాయంత్రం స్వామికి ప్రత్యేక పూజలనంతరం యాటకు బయల్దేరి వెళ్లారు. ఈ నెల 9న సాయంత్రం ఉగాది పండుగకు స్వామి వజ్రకరూరుకు చేరుకుంటారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

కళ్యాణదుర్గం: మండలంలోని కడదరకుంట పెన్నా నది పరీవాహక ప్రాంతం నుంచి ఇసుక అక్రమంగా తరలిపోతోంది. శుక్రవారం కడదరకుంట పెన్నా నది నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న టీడీపీ కార్యకర్త జనార్దన్‌రెడ్డి ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. అనుమతి లేకుండానే రోజూ పెన్నానది నుంచి ఇసుకను ఆత్మకూరు, ముట్టాల, గొరిదిండ్ల, తోపుదుర్తి తదితర ప్రాంతాలకు తరలిస్తున్నాడు. కేసు నమోదు చేసి, ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులకు అప్పగించారు.

ఘనంగా ఏకాదశి పూజలు

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన ఉంతకల్లు రుక్మిణీ పాండురంగ స్వామికి ఏకాదశి పూజలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. శుక్రవారం తెల్లవారుజామున ప్రత్యేక జలంతో స్వామికి వేదమంత్రోచ్చారణల మధ్య అభిషేకం చేశారు. మూలవిరాట్‌కు పట్టువస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం స్వామికి కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ మహామంగళహారతి పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.